క్లుప్తంగా

ఆలయానికి ట్రాక్టర్ వితరణ



ఆలయ ఈఓ వాణికి ట్రాక్టర్ తాళాలు, ఇతర డాక్యుమెంట్లు అందజేస్తున్న దాతలు

గుంతకల్లు రూరల్: కర్ణాటక రాష్ట్రం, బళ్లారి జిల్లాకు చెందిన చంద్రశేఖర్, కరుణాకర్ అనే దాతలు బుధవారం కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి దేవస్థానానికి రూ.10 లక్షల విలువ చేసే ట్రాక్టర్, ట్రాలీని బహూక రించారు. ఈ సందర్భంగా అర్చకులు దాతల కుటుంబ సభ్యుల పేర్లతో ఆలయం లో స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం దాతలకు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

నేటి నుంచి రైల్వే గేట్ మూసివేత

గార్లదిన్నె: మండల కేంద్రంలోని స్థానిక డ్యాం రోడ్డులో ఉన్న రైల్వే గేట్ గురువారం నుంచి నాలుగు రోజులు మూసివేస్తున్నట్లు రైల్వే ఇంజినీర్ రవిబాబు పేర్కొన్నారు. 19వ తేదీ నుంచి 22వ తేదీ వరకు గార్లదిన్నె నుంచి తాటిచెర్ల వరకు రైల్వే ట్రాక్ మర మ్మతులు చేస్తున్నట్లు తెలిపారు. రైల్వేట్రాక్ పనులు నిమిత్తం నాలుగు రోజులు తాత్కాలి కంగా మూసివేస్తున్నామన్నారు. అలాగే రైల్వే ట్రాక్ అవతలి వైపు ఉన్న గ్రామాల ప్రజల రాకపోకలకు భాస్కర్ ఫర్టిలైజర్ ఫ్యాక్టరీ సమీపంలో అండర్ పాస్ బ్రిడ్జి ద్వారా వెళ్లేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. ఆయా గ్రామాల ప్రజలు, వాహనదారులు గమనించి సహకరించాలన్నారు.

అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటుకు అనుమతివ్వండి



తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న ప్రజలు

యాడికి: పిన్నేపల్లి గ్రామంలో సర్వే నంబర్ 598లో అంగన్వాడీ కేంద్రం పక్కన ఉన్న ప్రభుత్వ స్థలంలో అంబేడ్కర్ విగ్రహ ఏర్పా టుకు అనుమతులు ఇవ్వాలని 17వ వార్డు సభ్యుడు శ్రీరాములు, గ్రామస్తులు కోరారు. బుధవారం తహసీల్దార్ ప్రతాప్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీ ఎస్ నాయకులు మురళి, సుంకన్న, శ్యామ్, శివకృష్ణ, మారెన్న, సూర్యుడు, కిశోర్, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రత ముఖ్యం



మాట్లాడుతున్న మలేరియా అధికారి శ్రీనివాసులు

యాడికి: పరిసరాలను శుభ్రంగా ఉంచుకుం టే వ్యాధులు దరిచేరవని తాడిపత్రి మలే రియా అధికారి శ్రీనివాసులు పేర్కొన్నారు. యాడికి పీహెచ్‌సీ సిబ్బందితో కలసి బుధ వారం ఒకటో సచివాలయ పరిధిలో వీరన్న పల్లి గ్రామంలో బుధవారం డ్రైడే.. ఫ్రైడే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ.. దోమలను నివారించి సీజనల్ వ్యాధులకు కళ్లెం వేయా లన్నారు. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని సూచించారు. దోమలతో డెంగీ, మలేరియా తదితర ప్రాణాంతక వ్యాధులు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. మురుగు నిల్వ ఉన్న ప్రాంతాలను గుర్తించి మలాథియాన్ పిచికారీ చేసి దోమ లార్వాను నివారించాల న్నారు. అంతకుముందు పీహెచ్‌సీలో ల్యాబ్ రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో ఏఎన్‌ఎం ప్రమీల పాల్గొన్నారు.

గృహ నిర్మాణాల్లో వేగం పెంచాలి



ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలిస్తున్న హౌసింగ్ ఈఈ మధుసూదన్ రెడ్డి

యాడికి: ప్రభుత్వం మంజూరు చేసిన పక్కా గృహాల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని గుంతకల్లు డివిజన్ హౌసింగ్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు మధుసూదన్ రెడ్డి తెలిపారు. బుధవారం మండలంలోని పచ్చా రుమేకల పల్లి రహదారిలో నిర్మాణంలో గృహాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యాడికిలో 210 ఇళ్లు పూర్తయ్యాయని తెలిపారు. 140 ఇళ్లు వివిధ దశల్లో ఉండటంతో అసహనం వ్యక్తం చేశారు. లబ్ధిదారులు డ్వాక్రా గ్రూపుల ద్వారా గృహ నిర్మాణాలకు కావాల్సిన రుణాలు తీసుకుని త్వరగా పనులు చేపట్టాల న్నారు. అంతకుముందు కమలపాడు రహదారిలో ఉన్న సిమెంట్ గోడౌన్‌ను తనిఖీ చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ షాషావలి, ఏఈ లోకేష్ కుమార్, వర్క్ ఇన్‌స్పెక్టర్ మధు, ఇంజినీరింగ్ అసిస్టెంట్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆఖరి మజిలీకి అవస్థలు

- నెలగొండలో శ్మశాన వాటిక స్థలం లేక ఇక్కట్లు
- పట్టించుకోని అధికారులు



నెలగొండ గ్రామంలోని శ్మశాన వాటిక

గుంతకల్లు రూరల్: మండల పరిధిలోని నెలగొం డ గ్రామంలో దహన సంస్కారాలు నిర్వహించేం దుకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. దాదాపు 900 కుటుంబాలు 3 వేల జనాభా ఉన్న ఈ గ్రామానికి గతంలో కేవలం 10 నుంచి 15 సెంట్ల విస్తీర్ణంలో ఉన్న స్మశాన వాటిక స్థలాన్ని కేటాయించారు. గ్రామంలో ఉన్న శ్మశాన వాటిక స్థలం ఏమాత్రం సరిపోవడం లేదు. గ్రామం అం తకంతకూ అభివృద్ధి చెంది జనాభా కూడా క్రమంగా పెరుగుతూ వచ్చింది. శ్మశాన వాటిక స్థలం సరిపోక గ్రామస్తుల ఇబ్బందులు క్రమంగా పెరుగుతూ వచ్చాయి. పెరిగిన జనాభా ఆధారం గా తమ గ్రామానికి శ్మశాన వాటిక స్థలాన్ని కేటా యించాలని.. గతంలో అధికారులకు విన్నవించు కున్నా ఫలితం లేకపోయింది. మృతదేహాలను ఖననం చేసేందుకు మరో ప్రత్యామ్నాయం లేక పోవడంతో.. పూడ్చిన శవాలను తొలగించాల్సి వస్తోంది. ఈ క్రమంలో గతంలో పూడ్చిపెట్టిన మృతదేహాల కళేబరాలు బయటపడుతున్నాయి. వాటి నుంచి దుర్వాసన వస్తుండటంతో స్థాని కులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ పరిస్థితిని అధిగమించేందుకు గత కొంత కాలంగా గ్రామస్తులు శాశ్వత సమాధుల నిర్మా ణాన్ని మొదలు పెట్టారు. అంతంతమాత్రంగా ఉన్న శ్మశాన వాటిక స్థలం ఏమాత్రం సరిపోక అవస్థలు పడుతున్నారు.

మాజీ ఎమ్మెల్యే వైవీఆర్ కృషి..

శ్మశాన వాటిక స్థలం లేక అవస్థలు పడుతున్న నెలగొండ గ్రామస్తుల ఇబ్బందులను తెలుసు కున్న మాజీ ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి ఈ సమస్యలను పరిష్కరించేందుకు చొరవ తీసుకున్నారు. పలుమార్లు జిల్లా కలెక్టర్‌ను కలసి శ్మశాన వాటిక స్థలాన్ని కేటాయించాలని విన్నవించారు. స్పందించిన కలెక్టర్ రెవెన్యూ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. గ్రామంలో పర్యటించిన రెవెన్యూ సిబ్బంది శ్మశాన వాటిక స్థలం కోసం గ్రామంలో స్థలం కోసం సర్వే కూడా చేపట్టారు. కానీ అదే సమయానికి ఎన్నికలు దగ్గర పడటం, అధికారులు ఎన్నికల విధుల్లో నిమగ్నం కావడంతో పరిస్థితి మళ్లీ మొదటికొచ్చింది. దీంతో కనీసం ఇప్పటికైనా తమ సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

కొంత స్థలంలోనే ఖననం



గ్రామం ఏర్పడినప్పటి నుంచి ఉన్న ఆ కొంత స్థలంలోనే మృతదేహాలను ఖననం చేస్తూ వస్తున్నారు. రానురాను గ్రామ జనాభా పెరగడంతో పరిస్థితి ఇబ్బందికరంగా మారింది. దీంతో పూడ్చిన శవాలను తొలగించాల్సి వస్తోంది. ఖాళీ స్థలం కోసం కంప చెట్లను తొలగిస్తున్నారు. గుంతల్లో మృతదేహాలను ఖననం చేయాల్సిన దుస్థితి దాపురించింది.

– వెంకటరాముడు, నెలగొండ

సమస్య పరిష్కరించాలి



గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో సమస్యను గ్రామ సర్పంచ్ పాటిల్ భాగ్యమ్మ ద్వారా అప్పటి ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి దృష్టికి తీసుకెళ్లాం. కలెక్టర్ వరకూ వెళ్లి సమస్య పరిష్కారానికి చొరవ తీసుకున్నారు. శ్మశాన వాటిక స్థలం కోసం గ్రామంలో సర్వే కూడా చేశారు. కానీ అంతలోనే ఎన్నికలు రావడంతో అక్కడితో ఆగిపోయింది. కనీసం ఇప్పటికైనా ఉన్నతాధి కారులు స్పందించి శ్మశాన వాటిక స్థలాన్ని కేటాయించాలి.

– పాటిల్ జయరామిరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకుడు

ఇంధన పొదుపుపై అవగాహన అవసరం



తాడిపత్రిరూరల్: బహుమతులు అందిస్తున్న ట్రాన్స్‌కో డీఈ ప్రభాకర్ రావు



మాట్లాడుతున్న ట్రాన్స్ కో ఏఈ షఫీ

తాడిపత్రి రూరల్: ఇంధన పొదుపుపై అవగాహన పెంచుకోవాలని ట్రాన్స్‌కో డీఈ ప్రభాకర్‌రావు తెలిపారు. బుధవారం మండలంలోని చుక్క లూరు జెడ్పీ హైస్కూల్‌లో బుధవారం ఇంధన పొదుపు వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు వ్యాచరచన పోటీలు నిర్వహించారు. ఈ సంద ర్భంగా డీఈ మాట్లాడుతూ.. రోజు రోజుకు పెరు గుతున్న ఇంధన వినియోగంపై ప్రజలు అవగా హన కలిగి ఉండాలన్నారు. ఇంధనాన్ని పొదుపుగా ఉపయోగించడం వల్ల ఆర్థికంగా లాభంతో పాటు భవిష్యత్తు అవసరాలకు మేలు చేసిన వారవు తారని పేర్కొన్నారు. వ్యాస రచన పోటీల్లో ప్రతిభ కనబరిచిన రాజేష్, అఖిలేశ్వర్ రెడ్డి, లక్ష్మీదేవి, అశ్వినికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఏఈ సుదర్శన్ రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు సుధాకర్, భౌతికశాస్త్ర ఉపాధ్యాయుడు అనిల్ కుమార్ పాల్గొన్నారు.

విద్యుత్ ఆదా చేయాలి

పెద్దవడుగూరు: మండల ప్రజలందరూ విద్యుత్ ఆదా చేయాలని ట్రాన్స్ కో ఏఈ షఫీద్దున్, జెడ్పీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుధాకర్ బాబు సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని జెడ్పీ పాఠశాల విద్యార్థులకు ఇంధన పొదుపుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యుత్‌ను పొదుపుగా వాడుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ అధిక లోడ్ లాగే విద్యుత్ పరికరా లను వాడకూడదన్నారు. తక్కువ విద్యుత్ ఖర్చు అయ్యే పరికరాలను వినియోగించాలన్నారు.

ఉద్యోగులకు బయోమెట్రిక్ తప్పనిసరి



హాజరుపట్టికను పరిశీలిస్తున్న ఎంపీడీఓ వాసుదేవ రెడ్డి

యల్లనూరు: చెత్త నుంచి సంపద తయారీ కేంద్రా లను వినియోగంలోనికి తీసుకురావాలని ఎం పీడీఓ వాసుదేవరెడ్డి ఆదేశించారు. బుధవారం ఆయన వాసాపురం, బుక్కాపురం గ్రామాల్లో పర్యటించారు. బుక్కాపురం సచివాలయాన్ని తనిఖీ చేశారు. సచివాలయ ఉద్యోగులు సమయ పాలన పాటించి బయోమెట్రిక్ హాజరు, హాజ రుపట్టికలో సంతకాలు చేయాలన్నారు. హాజరు పట్టిక, మూమెంట్ రిజిష్టర్‌ను తనిఖీ చేశారు. హౌస్‌హోల్డ్ సర్వేపై సచివాలయ సిబ్బందికి సూచనలిచ్చారు. అనంతరం వాసాపురంలో చెత్త నుంచి సంపద కేంద్రాన్ని తనిఖీ చేశారు. మండ లంలోని అన్ని చెత్త సంపద కేంద్రాలను వినియో గంలోకి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో స్వచ్ఛ భారత్ కో–ఆర్డినేటర్ గోపాల్ నాయుడు, ఫీల్డ్ అసిస్టెంట్ నాగభూషణ పాల్గొన్నారు.

పింఛన్ల పంపిణీపై విచారణ

పంచాయతీ కార్యదర్శి పింఛన్ పంపిణీ సమయంలో డబ్బు తీసుకుంటున్నారని వాసా పురం గ్రామానికి చెందిన దివ్యాంగురాలు లక్ష్మీదేవి ఫోన్ నంబర్ మీద సీఆర్‌డీ వాళ్లకు ఫిర్యాదు అందింది. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బుధవారం ఎంపీడీఓ వాసుదేవరెడ్డి వాసాపురం గ్రామానికి చేరుకుని పింఛన్ లబ్ధిదా రులను విచారించారు. లక్ష్మీదేవి పింఛన్‌కు వేరే వాళ్ల ఫోన్ నంబర్ లింక్ అయ్యింది. ఈ నంబ ర్‌కు ఫోన్ చేస్తుంటే ట్రూకాలర్‌లో శ్రీరమ్య శ్రీకాకుళం జిల్లాలో సచివాలయ ఉద్యోగిగా చూపుతోంది. మేము ఎలాంటి ఫిర్యాదు ఇవ్వలేదని పింఛనుదారు లక్ష్మీదేవి అధికారులకు సమాధానం ఇచ్చింది.

బీజేపీ కుట్రతోనే జమిలీ ఎన్నికలు

గుంతకల్లు: మహారాష్ట్ర, హర్యానాలో ఈవీఎం ట్యాంపరింగ్ ద్వారా గెలిపొందారని దేశవ్యాప్తం గా చర్చ జరుగుతుండటంతోనే జమిలీ ఎన్నిక లను తెరమీదకు తెచ్చారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు డీ.జగదీష్ అన్నారు. బుధవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశ వ్యాప్తంగా ఒకేసారి పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలు జరపడం సాధ్యపడే విషయం కాద న్నారు. ఇది పెద్ద బోగస్ అని, కేవలం ట్యాంపరిం గ్ వ్యవహారం పక్కదారి పట్టించడానికే డ్రామాకు తెరలేపారని ఆరోపించారు. వచ్చే ఏడాది ఏప్రిల్, మే, జూన్ నెలలో గ్రామ, మండల స్థాయిలో సీపీఐ మహాసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సెప్టెం బర్ 21 నుంచి 25 వరకు పంజాబ్‌లోని చండీఘ డ్‌లో జాతీయ స్థాయి మహసభ నిర్వహిస్తామని పేర్కొన్నారు.

ఆర్‌ఎంఎస్‌ను తరలించడం సిగ్గుచేటు

పట్టణంలోని మోదీనాబాద్‌లోని ఆర్‌ఎంఎస్ ఉద్యోగులు చేపట్టిన దీక్షలకు సీపీఐ నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా జగదీష్ మాట్లాడుతూ.. డివిజన్ హెడ్ క్వాటర్స్‌లోని ఆర్ ఎంను తరలించడం సిగ్గుచేటన్నారు. గుంతకల్లు నుంచి అనంతపురానికి తరలించడం మంచిది కాదన్నారు. కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ ఇంచార్జ్ వీరభద్ర స్వామి, నాయకులు బి.మహేష్, గోపీనాథ్, ఎస్ఎండీ గౌస్, రాముడాయల్, కుళ్లాయప్ప, తలారి సురేష్ పాల్గొన్నారు.

ఘనంగా బీరప్ప స్వామి గంగపూజ



బీరప్ప స్వామికి పూజలు చేస్తున్న భక్తులు

గుత్తి రూరల్: మండలంలోని తురకపల్లి గ్రామ శివారులో బుధవారం కురుబల ఆరాధ్యదైవం బీరప్ప స్వామి గంగపూజ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. తొలుత బీరప్ప స్వామిని గ్రామం లోని వీధుల్లో మేళతాళాలు, మంగళవాయిద్యాల నడుమ ఊరేగించారు. జిల్లాలోని అన్ని మండ లాలకు చెందిన కురుబలు అక్కడికి చేరుకుని గం గపూజ చేపట్టారు. అర్చకులు గంగాజలంతో అభి షేకాలు, హారతులు ఇచ్చారు. భక్తులకు తీర్థప్ర సాదాలను అందించారు. అనంతరం బీరప్ప స్వామికి పట్టాభిషేక మహోత్సవ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా జరిపించారు. కురుబలు తురకపల్లి గ్రామ శివారులో భారీ ఎత్తున సభ ఏర్పాటు చేశారు. ప్రతి 15 ఏళ్లకు ఒకసారి జిల్లాలోని ఓ ప్రాంతంలో బీరప్ప స్వామి మహో త్సవాన్ని నిర్వహిస్తామని కురుబ సంఘం నాయ కులు తెలిపారు. ఈ ఏడాది గుత్తి మండలం తుర కపల్లిలో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అనం తరం కురుబ సంఘం ఆధ్వర్యంలో పలు సాంస్కృ తిక కార్యక్రమాలు నిర్వహించి, అన్నదాన కార్య క్రమం నిర్వహించారు. జిల్లాలోని ఇతర మండ లాల నుంచి కురుబలు భారీగా తరలివచ్చారు.

ఆర్థికాభివృద్ధి సాధించాలి



మెగా చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

గుంతకల్లు రూరల్: స్త్రీనిధి రుణాలతో ప్రతి మహిళా ఆర్థికాభివృద్ధి సాధించాలని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం సూచించారు. బుధవారం స్థానిక వెలుగు కార్యాలయంలో స్త్రీనిధి రుణాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, డీఎల్‌డీఓ విజయలక్ష్మి మాట్లాడుతూ.. రుణాలు అవసరమైన ప్రతి మహిళకు అడిగిన ఒక్క రోజులోనే స్త్రీనిధి రుణా లను మంజూరు చేయడం జరుగుతోందన్నారు. మహి ళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల న్నారు. గుంతకల్లు నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటి వరకూ 1,858 మంది మహిళలకు రూ.12.58 కోట్ల రుణాలను మంజూరు చేయడం జరిగిందన్నారు. ఇప్పుడు గుంతకల్లు మండలంలోని 273 మందికి రూ.2.22 కోట్ల రుణాలను మంజూరు చేస్తున్నట్లు తెలి పారు. రుణాలతో మహిళలు స్వయం ఉపాధిని పొంది అభివృద్ధి దిశగా అడుగులు వేయాలని సూచిం చారు. డ్వాక్రా మహిళలు బీమా యోజన పథకంలో నమోదు చేసుకోవాలన్నారు. ఈ పథకం ద్వారా అను కోని పరిస్థితుల్లో రుణాలు పొందిన వారు మరణిస్తే వారి రుణాలు కూడా రద్దు అవుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీకాంత్ చౌదరి, ఏపీఎం గుణశ్యాం, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

యాజమాన్య పద్ధతులతో దిగుబడులు



మాట్లాడుతున్న ఉద్యానశాఖ శాస్త్రవేత్త డాక్టర్ సుబ్రహ్మణ్యం

గార్లదిన్నె: రైతులు చీనీ పంటలో యాజమాన్య పద్ధతులు పాటిస్తే మంచి దిగుబడులు సాధించ వచ్చని శాస్త్రవేత్త డాక్టర్ సుబ్రహ్మణ్యం పేర్కొ న్నారు. స్థానిక ఉద్యానశాఖ కార్యాలయంలో చీనీ పంటలో మెలకువలు, నూతన యాజమాన్యం పద్ధతులపై రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త డాక్టర్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ.. చీనీ పంటలో వేరుకుళ్లు సోకిన చెట్టుకు నీరు పెట్టిన మరుసటి రోజునే 1 శాతం బోర్డు మిశ్రమం 2 గ్రాముల ఒక లీటర్ నీటికి మందు ద్రావణం 20 లీటర్లు చెట్టు పాదు అంతా పోయాలన్నారు. వేసవిలో తెగుళ్లు సోకిన చెట్లు పాదుల్లో ఎండు ఆకు, వరి, వేరు శనగ, పెసర, మినప పొట్టుతో 2–3 అంగుళాలు మందముతో పరచి నేలలో తేమను కాపాడుకో వాలన్నారు. వేరుకుళ్లు నివారణకు ట్రైకోడెర్మా కల్చర్ మిశ్రమం ఒక చెట్టుకు 10 కిలోల చొప్పున పాదులో వేయాలని పేర్కొన్నారు. అదేవిధంగా పొలుసు పురుగు, నల్లి పురుగుల నివారణపై అవ గాహన కల్పించారు. కార్యక్రమంలో హెచ్‌ఓ రత్నకుమార్, మండల వ్యవసాయ అధికారి రామాంజనేయులు, ఉద్యాశాఖ విస్తరణ అధికారి రామాంజనేయులు, ఆర్బీకే సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారానికి చర్యలు

పామిడి: మండలంలోని గజరాంపల్లి, నీలూరు గ్రామాల్లో బుధవారం రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ సదస్సులను ఉద్దేశించి తహసీల్దార్ ఎస్.శ్రీధరమూర్తి మాట్లాడుతూ.. భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నిర్వహి స్తున్న ఈ సదస్సులను మండల ప్రజలు సద్వి నియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ఆయా రెవెన్యూ గ్రామాల ప్రజల నుంచి పలు సమస్యలపై అర్జీలు స్వీకరించారు. అలాగే గురువారం మండలంలోని అక్కజాంపల్లి, ఎదురూరు గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు ఉంటాయన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ తేజోత్స్న, మండల సర్వేయర్ మురళీధర్, ఈఓ క్రిష్టయ్య, రెవెన్యూ, సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

యల్లనూరు: సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేస్తున్నామని తహసీల్దార్ రాజా తెలిపారు. బుధవారం మం డల కేంద్రంలో రెవెన్యూ సదస్సు నిర్వహిం చారు. భూ సమస్యలపై 5 వినతిపత్రాలు స్వీక రించారు. కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ నారాయణమ్మ, మండల సర్వేయర్ షర్మిలీ, వీఆర్వో మహిత, సర్వేయర్ మహేష్ పాల్గొన్నారు.

గుత్తి రూరల్: మండలంలోని మాముడూరులో బుధవారం జరిగిన రెవెన్యూ సదస్సుకు ఆర్డీఓ శ్రీనివాసులు, తహసీల్దార్ ఓబులేసు, డిప్యూటీ తహసీల్దార్ శ్రీలత హాజరయ్యారు. గ్రామాల్లో జరిగే రెవెన్యూ సదస్సులకు మండల అధికా రులు వస్తారని తెలిపారు. ఎటువంటి సమ స్యలు ఉన్నా అధికారులకు అర్జీ రూపంలో ఇచ్చి పరిష్కరించుకోవాలన్నారు. అనంతరం ఎనిమిది మంది రైతులు భూ సమస్యలపై అర్జీలు అందజేశారు. కార్యక్రమంలో వీఆర్ ఓలు సురేంద్ర, అబూబకర్, ఎంపీటీసీ లాలెప్ప, రెవెన్యూ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గుంతకల్లు రూరల్: మండల పరిధిలోని నాగ సముద్రం గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. తహసీల్దార్ రమాదేవి ఆధ్వ ర్యంలో నిర్వహించిన ఈ సమావేశానికి ఆర్డీఓ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై, మాట్లా డారు. భూ సమస్యలు, రస్తా వివాదాలు తది తర సమస్యలతో ఇబ్బందులు పడుతున్న రైతులు తప్పనిసరిగా అర్జీలు అందజేయాల న్నారు. గ్రామస్తుల నుంచి 15 అర్జీలను స్వీకరించారు.

పెద్దవడుగూరు: మండలంలోని ప్రజలందరూ గ్రామ రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ ఉషారాణి తెలి పారు. బుధవారం మండల పరిధిలోని పి.కొ ట్టాలపల్లి, కొండూరు గ్రామాల్లో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. వివిధ సమస్యలపై 15 అర్జీలు స్వీకరించినట్లు తహసీల్దార్ తెలి పారు. కార్యక్రమంలో ఆర్ఐ లహరిక, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

నిరుపేదలకు భూమి పంపిణీ చేయాలి

శింగనమల: మండలంలో భూమి లేని నిరుపేదలకు మూడు ఎకరాల ప్రభుత్వం భూమి పంపిణీ చేయాలని సీపీఎం నాయ కులు కోరారు. బుధవారం మండలంలోని తరిమెల గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. సీపీఎం నాయకుడు భాస్కర్ మాట్లాడుతూ.. ఇళ్ల స్థలాలు మంజూరు చేసి, ఇళ్లు నిర్మించాలని కోరారు. ఆక్రమణకు గురైన శ్మశానవాటికలను సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేయాలని కోరారు. రైతులు, ప్రజల నుంచి అధికారులు దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ బ్రహ్మయ్య, ఎంపీడీఓ నిర్మల కుమారి, అధికారులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ రైతు మృతి

యాడికి: ఈనెల 16న అప్పుల బాధతో వ్యవసాయ తోటలోనే పురుగుల మందు తాగి ఆత్మహత్యాయ త్నానికి పాల్పడిన రైతు రామదాసు నాయక్ అనం తపురంలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. వివరాలు.. మం డలంలోని పుప్పాల తండా గ్రామానికి చెందిన రామదాసు నాయక్ (53)కు భార్య దేవీబాయి, ఇద్దరు కూతుళ్లు, కుమారుడు ఉన్నారు. వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్న రామదాసు నాయక్ దాదాపు రూ.16 లక్షల వరకు అప్పు చేశాడు. పంటలు సరిగ్గా పండక తెచ్చిన అప్పులు తీర్చే మార్గం కనబడక మదనపడేవాడు. ఈనెల 16న సాయంత్రం తన వ్యవసాయ తోటలోనే పురు గుల మందు తాగి అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. గమనించిన కుటుంబ సభ్యులు అతడ్ని చికిత్స నిమిత్తం అనంతపురానికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం సాయంత్రం రామ దాసు నాయక్ మృతి చెందాడు. మృతుడి తండ్రి లక్ష్మణ్ నాయక్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ప్రపంచ తెలుగు మహాసభలకు ఆహ్వానం



నాగముని

గుత్తి: గుత్తి ఆర్ఎస్‌కు చెందిన విద్యుత్ ఉద్యోగి, కవి నాగమునికి అరుదైన గౌరవం దక్కింది. ఈనెల 28, 29 తేదీల్లో విజయ వాడలో జరిగే ప్రపంచ తెలుగు మహాసభలకు నాగ మునికి బుధవారం ఆహ్వానం అందింది. నాగముని గుత్తిలోని విద్యుత్ శాఖలో జూనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తూ మరోవైపు కవిగా రాణిస్తున్నారు. గత ఏడాది జాతీయ అంబేడ్కర్ రత్న కవి అవార్డును కూడా దక్కించుకున్నారు.

మహిళా పూజారిపై మందుబాబుల దాడి

తాడిపత్రిటౌన్: మహిళా పూజారిపై మందుబా బులు దాడి చేసిన ఘటన తాడిపత్రిలో ఆలస్యంగా వెలుగుచూసింది. ఈనెల 15న తాడిపత్రి పట్టణం లోని బైపాస్ రోడ్డులో ఉన్న నల్లమ్మ ఆలయం వద్ద పవన్, మహేష్, పల్లయ్య, వంశీ అనే వ్యక్తులు మద్యం సేవిస్తున్నారు. గమనించిన ఆలయ పూజారి కుళ్లాయమ్మ ఇక్కడ మద్యం సేవించకూ డదని అడ్డు చెప్పింది. కోపంతో ఊగిపోయిన మందుబాబులు ఆమెపై దాడి చేసి గాయపరిచారు. బుధవారం ఆమె పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు చేస్తున్నారు.

21న అయ్యప్ప గ్రామోత్సవం

బుక్కరాయసముద్రం: మండల కేంద్రంలో ఈనెల 21వ తేదీన అయ్యప్ప స్వామి గ్రామోత్సవం నిర్వ హిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. బీకేఎస్‌లో అయ్యప్ప స్వామి దేవాలయం నూతనంగా నిర్మిస్తున్న విషయం తెలి సిందే. 21న మధ్యాహ్నం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం, సాయంత్రం 5 గంటలకు స్వామికి పుర వీధుల్లో గ్రామోత్సవం నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధురాలి మృతి



లక్ష్మీదేవి మృతదేహం

తాడిపత్రి రూరల్: మండలంలోని టెక్ కళాశాల వద్ద బుధ వారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో లక్ష్మీదేవి (66) మృ తి చెందినట్లు అప్ గ్రేడ్ సీఐ శివగం గాధర్ రెడ్డి తెలి పారు. వివరాలు.. టెక్ కళాశాలలో స్వీపర్‌గా పని చేస్తున్న లక్ష్మీదేవి రోడ్డు దాటుతుం డగా కడప వైపు నుంచి వేగంగా వచ్చిన లారీ ఢీకొ ట్టింది. ఈ ఘటనలో వృద్ధురాలు తీవ్రంగా గాయప డటంతో చికిత్స నిమిత్తం తాడిపత్రి ప్రభుత్వ ఆసు పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందింది. లారీ డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు

పెద్దవడుగూరు: పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని రౌడీ షీటర్లు నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని తాడిపత్రి డీఎస్పీ రామకృష్ణుడు పేర్కొ న్నారు. బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో ఎవరైనా పాత కక్షలు మనస్సులో పెట్టుకుని గొడవలు సృష్టించడా నికి ప్రయత్నించినా ఉపేక్షించేది లేదన్నారు. శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే ఎంతటి వారినైనా వదిలే ప్రసక్తి లేదని హెచ్చరించారు. పాత నేరస్తుల కదలికలపై పోలీసులు ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ ఆంజనేయులు, సిబ్బంది పాల్గొన్నారు.